# తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయాలి

❖ గోడ పత్రిక ఆవిష్కరణ..



**దశ, ఓయూ:** తెలంగాణ జన సమితి పార్టీ నాల్గవ రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయాలని కోరుతూ విద్యార్థి జన సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఓయూ కమిటీ చెరుకు శివరాజ్ , రమేష్ యాదవ్ అధ్యక్షతన చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాసంపల్లి అరుణ్ కుమార్ హజరై మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం లో తన వంతు పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాం రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఉద్యమ ఆకాంక్షల సాధనకై ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ఏర్పాటు చేసిన తెలంగాణ జన సమితి పార్టీ నాల్గవ ప్లీనరీ మే 12 వ తేదీన హైదరాబాద్ లోని జలవిహార్ లో జరుగుతుంది. ఈ ప్లీనరీలో రాష్ట్రంలోని విద్యార్థుల యొక్క స్కాలర్షిప్, ఫీ రియంబర్స్మెంట్ తదితర విద్యా సమస్యలపై, అలాగే రాష్ట్రంలోని వివిధ సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు పాల్గొనవలసిదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి రాష్ట్ర కార్యదర్శి మాలోత్ రవి కుమార్, రాష్ట్ర కార్యదర్శి జిల్లా పెల్లి దిలీప్ కుమార్ , విద్యార్థి జనసమితి ఓయూ నాయకులు , ఎల్లేష్, ముసేబ్, రిషి, యాకూబ్, అయూబ్, శివ, సాయికుమార్, అమృత, అక్షిత, యామిని, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్ టెక్నాలజీతో పాలీ ట్రామా బాధితులకు కొత్త జీవితం



**దశ సూర్యాపేట ప్రతినిధి :** అవయవాల రోబోటిక్ టెక్నాలజీతో పాలీ ట్రామా బాధితులకు కొత్త జీవితం అందిస్తున్నామని హైద్రాబాద్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి డాక్టర్ కిరణ్ రెడ్డి బాదం అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని భాస్కర్ ఇన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ అధునాత లింబ్ సాల్వేజ్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ విభాగం ద్వారా అసాధ్యమనుకున్న కేసుల్లో కూడా అవయవాలును కాపాడి బాధితులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. నుజ్జునుజ్జైన శరీర భాగాలు, తెగిపోయిన అవయవాలను ఆరు గంటల లోపు ఆసుపత్రిలో జాయిన్ అయితే తిరిగి యదాస్థానంలో అమరుస్తున్నట్లు తెలిపారు. రోబోటిక్ జాయింట్ రిప్లేస్‌మెంట్ అండ్ ఎండోస్కోప్ స్పైన్ సర్జరీ రోబోటిక్ అసిస్టెండ్ జాయింట్ రిప్లేస్‌మెంట్ అందుబాటులోకి వచ్చిందన్నారు. శస్త్ర చికిత్స జరిగిన రోగులు గంటల్లోనే నడవగలుగుతారని నొప్పి తక్కువ ఉండటంతో పాటు తక్కువ సమయంలో కోలుకుంటారన్నారు. అన్ని రకాల ఇన్సురెన్స్ సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయని అవసరం ఉన్న రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేజర్ పరమేష్, అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధికి బాట



**దశ, పాల్వంచ:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో సంప్రదాయ విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కలిగి ఉండటం ఎంతో అవసరం. వృత్తి విద్యా కోర్సులు యువతకు స్వయం ఉపాధికి బలమైన మార్గాన్ని చూపుతాయి అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం పాల్వంచలోని నవ ఒకేషనల్ ఇనిస్టిట్యూట్ లో జరిగిన 'నైపుణ్యాభివృద్ధి' అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ శిక్షణ కేంద్రంలోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. శిక్షణ పొందుతున్న వారితో మాట్లాడి, వారికి అందుతున్న విద్య, ప్రాక్టికల్ నైపుణ్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమలు, సర్వీస్ రంగాల్లో నైపుణ్యం కలిగిన సిబ్బందికి నేడు విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. వెల్డింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, సోలార్ టెక్నాలజీ వంటి రంగాల్లో తక్కువ కాలంలో శిక్షణ పొంది, త్వరగా ఉపాధి పొందవచ్చని సూచించారు. కేవలం ఉద్యోగాల కోసమే కాకుండా, స్వయం ఉపాధి యూనిట్లు ప్రారంభించి ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి యువత ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జపాన్, రష్యా వంటి అభివృద్ధి చెందిన దేశాలు వృత్తి విద్యకే అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నాయని గుర్తు చేశారు. నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్ ద్వారా ఇప్పటివరకు 2,200 మందికి శిక్షణ ఇవ్వడం, ఈ ఏడాది 80 మందికి ఉపాధి కల్పించడం అభినందనీయమన్నారు. శిక్షణ పొందిన అభ్యర్థులు విదేశాల్లో కూడా రాణిస్తుండటం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

# ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద పూలే అంబేద్కర్ మహనీయుల జయంతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**దశ, ఓయూ :** ఈనెల 28వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో మధ్యాహ్నం 1 గంటలకు మహనీయుల జయంతి ఉత్సవాలు వెనుకబడిన కులాల సమాఖ్య ( బి సి ఎఫ్ ) మరియు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం, 42 శాతం బీసీ రిజర్వేషన్ల పోరాట సమితి, దలిత్ బహుజన్ స్టూడెంట్ అసోసియేషన్ (డి బి ఎస్ ఏ) , పి డి ఎస్ యు ( జార్జి రెడ్డి,) బీసీ జేఏసీ , ఏ ఐ ఓ బి సి ఎస్ ఎఫ్ , సబ్బండ శక్తి తదితర సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో వెనుకబడిన కులాల సమాఖ్య ( బి సి ఎఫ్ ) వ్యవస్థాపక అధ్యక్షుడు నాగనమోని చెన్నారాములు ముదిరాజ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతున్నది. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కొండ నాగేశ్వరరావు మీడియా ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో బీసీ ఎస్సీ ఎస్టీలు ఆదివాసీలు మైనారిటీలు అందరూ ఐక్యంగా కలిసిమెలిసి ఉండి రాజ్యాధికారాన్ని సాధించాలని రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని దళిత బహుజనులపై జరుగుతున్నటువంటి దాడులను అరికట్టాలని అందుకోసం ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్న మహనీయుల జయంతి ఉత్సవాలు ప్రాతిపదిక కావాలని ఆశిస్తున్నానని అన్నారు.

ఈ సందర్భంగా బీసీల 42% శాతం రిజర్వేషన్ బిజెపి కాంగ్రెస్ పార్టీలు చిత్తశుద్ధితో అమలు చేయాలని డాక్టర్ అవ్వారు వేణు కుమార్ పేర్కొన్నారు బహుజన రాజ్యాధికార సాధనకు బీసీ ఎస్సీ ఎస్టీ ఆదివాసి మైనారిటీలు అందరూ సంయుక్తంగా కలిసి పని చేయాలని డి.బి.ఎస్.ఏ రాష్ట్ర కో ఆర్డినెటర్,ఓయూ స్కాలర్ జంగిలి దర్శన్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీ చిరంజీవులు మాజీ ఐఏఎస్, ప్రధాన వక్త ప్రొఫెసర్ కంచ ఐలయ్య, విశిష్ట అతిథి జస్టిస్ చంద్రకుమార్ మాజీ హైకోర్టు న్యాయమూర్తులు , విశిష్ట అతిథి డాక్టర్ జె. పూర్ణ చంద్రరావు మాజీ డిజిపి, ఏ ఐ బి ఎస్ పి. జాతీయ కోఆర్డినేటర్ ,ప్రొఫెసర్ రామ్ షెఫర్డ్,ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు,ప్రొఫెసర్ రాములు ఓయూ , డాక్టర్ కె. వీరస్వామి కేయూ, డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వివేకానంద డిగ్రీ కళాశాల , డాక్టర్ నలిగంటి శరత్ చమార్ డి బి ఎస్ ఏ, వ్యవస్థాపకులు ,దాసోజు లలిత సబ్బండ శక్తి వ్యవస్థాపకురాలు,డాక్టర్ జంపాల రాజేష్ టి ఎస్ ఎఫ్ వ్యవస్థాపకులు , 42% బి.సి రిజర్వేషన్ పోరాట సమితి స్టేట్ కోఆర్డినేటర్, డాక్టర్ అవ్వారు వేణు కుమార్, జంగిలి దర్శన్ డిబిఎస్ఎ, రాష్ట్ర కోఆర్డినేటర్ , కొంకటి లక్ష్మణ్ బహుజన మేధావి, డాక్టర్ శీలం నాగేశ్వరరావు జార్జి రెడ్డి పి డి ఎస్ యు ,వ్యవస్థాపకులు , ఆర్. ఎల్. మూర్తి డి వై ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు , డాక్టర్ కొమ్ము శేఖర్ మాదిగ ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి,డాక్టర్ వలిగొండ నరసింహ టిఎస్సీ జాక్ వ్యవస్థాపక అధ్యక్షుడు,కంచర్ల బద్రి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ , ఉదయ్ ఏఐఎస్ఎఫ్ , మహాజనగలం వ్యవస్థాపక అధ్యక్షుడు సురేష్ మహాజన,కాశీనాథ్ విద్యార్థి, నిరుద్యోగ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, కొమ్మన బోయిన సైదులు యాదవ్ బీసీ ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, చేరాల వంశీ , శ్రీధర్ యాదవ్ ,రామకృష్ణ డి.బి. ఎస్.ఏ నాయకులు రాజ్ కుమార్,ప్రణయ్, మరియు దత్తాత్రేయ ముదిరాజ్ తదితరులు పాల్గొంటున్నారు.



# తార్నాకలో ఘనంగా సత్యసాయి సేవా కార్యక్రమాలు

❖ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 15వ ఆరాధన మహోత్సవం

**దశ ఓయూ:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 15వ ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకుని తార్నాకలోని శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదానం, మజ్జిగ పంపిణీ, పేదలకు దుస్తులు, నిత్యావసర వస్తువుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్లు పంపిణీ చేసి విద్యాభివృద్ధికి తోడ్పడ్డారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొండవీటి ప్రేమలత దేవి, చంద్రకళ, లక్ష్మి రెడ్డి, సురేఖకాంత, కామేశ్వరి, లక్ష్మీనాయుడు, సత్యవతి, గాయత్రి, ప్రేమలత, కిరణ్మయి, సుజాత, ఉదయ, కుమారి సాయి ప్రియ, మాణిక్యాలు, చంద్రమౌళి రెడ్డి, అశోక్ కుమార్,చంద్రమోహన్, కె.వి. అప్పారావు, సి. మురళీశంకర్ తదితరులు పాల్గొన్నారు.సేవా కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో మానవత్వం పెంపొందించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

# ఇన్స్యూరెన్స్ చెక్ అందించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్




❖ పోలీస్ సాలరీ ప్యాకేజీ SBI బ్యాంక్ అంకౌంట్ ఇన్స్యూరెన్స్ ద్వారా 10 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ చెక్

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా పోలీసు శాఖ నందు పని చేస్తూ అకాలంగ మరణించిన ఏఎస్ఐ సత్యనారాయణ కుటుంభానికి 10 లక్షల రూపాయల సాలరీ ప్యాకేజ్ SBI ఇన్స్యూరెన్స్ చెక్ ను ఈరోజు జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ తన కార్యాలయం నందు అందించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పోలీసు లకు ప్రత్యేక సాలరీ ప్యాకేజీ ఇవ్వడం జరిగినది. పోలీసు సిబ్బంది మరణించిన క్రమంలో ఈ పోలీస్ సాలరీ ప్యాకేజ్ అకౌంట్ ద్వారా 10 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ అందిస్తుంది. ఈ స్కీం ద్వారా ఈరోజు సత్యనారాయణ కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల చెక్కు అందజేయడం జరిగినది అని, ఈ స్కీం పోలీసు కుటుంబాలకు ఎంతగానో ఆర్థిక బాసటగా నిలుస్తుంది అని ఎస్పి అన్నారు. సిబ్బంది అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు. ప్రతి పోలీసు సిబ్బంది సాలరీ ప్యాకేజ్ అకౌంట్ గా మార్పు చేసుకోవాలని సూచించారు. ఈ స్కీం ను రూపొందించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, AO మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీసు సంఘం అధ్యక్షులు ఎస్ఐ రామచందర్ గౌడ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు మోహన్ కుమార్, మహేష్, సిబ్బంది ఉన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి

❖ కూరగాయల పెంపకం, వాణిజ్య పంటల సాగుకు రైతులు మొగ్గు చూపాలి

❖ ఏఐసీసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**దశ సూర్యాపేట ప్రతినిధి :** రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని ఏఐసీసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్టార్ బంకెట్ హాల్ లో ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ ఆద్వర్యంలో శుక్రవారం జరిగిన ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పండించడానికి ఒక కిలో ధాన్యానికి 2000 నుంచి 3000 లీటర్ల నీళ్లు అవసరమని అంతేకాకుండా ప్రతిసారి వరి పండించడం వలన భూసారం కోల్పోతుందని ఎరువులు ఎక్కువగా చేయవలసి వస్తుందని దిగబడి తగ్గిపోతుందని ఆయన అన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలు ఆయిల్ ఫామ్ సాగులవల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని కూరగాయల సాగు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన చెప్పారు. మనకు అవసరమైన కూరగాయలను ఎక్కువగా ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని అన్నారు.

రైతులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి శాస్త్రవేత్తల సలహాలు తీసుకొని ఆధునిక వ్యవసాయ పద్ధతులతో ఆయిల్ ఫామ్ కూరగాయల సాగు, వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని ఆయన అన్నారు. తన చిన్నతనంలో తాను తుంగతుర్తిలో ప్రతి సంవత్సరం కూడా వేసవి సెలవుల్లో తుంగతుర్తి వెళ్లేవాడినని, అక్కడ కరువు ప్రాంతం కాబట్టి ఎక్కువగా నీటి అవసరం లేని పంటలు పండించే వాళ్ళని ఆయన అన్నారు. రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు తగిన రీతిలో అవగాహన కల్పించాలని, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, అంతేకాకుండా గిట్టుబాటు ధరలు కూడా వచ్చే విధంగా చేయాలని చెప్పారు. తాను తన తండ్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో కలిసి వ్యవసాయ పరిశోధనలు చేయడానికి ఇజ్రాయిల్ దేశం వెళ్ళామని, అక్కడ ఎడారి ప్రాంతంలో కూడా వారు తక్కువ నీటితో పంటలు పండించడం చేస్తున్నారని మనం కూడా అటువంటి ఆధునిక పద్ధతులతో సాగు చేయడం నేర్చుకోవాలని ఆయన అన్నారు. రైతులు పాడి పరిశ్రమ పై దృష్టి సారించాలని, 2012 నుండి తన తండ్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూచనల మేరకు, తన తల్లి పేరుమీద హయత్ నగర్ లో డైరీ నడిపిస్తున్నానని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రైతులకు సబ్సిడీతో యంత్రాలు అందిస్తుందని కాబట్టి రైతులు డ్రిప్ ఇరిగేషన్ వైపు మొగ్గు చూపాలని చెప్పారు. కూరగాయలు సాగు చేస్తూ లాభాలు గడిస్తున్న రైతులను ఆయన అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా, రుణమాఫి పథకాలు అమలు చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాసం లింగారెడ్డి , వైస్ చైర్మన్ పంతంగి మల్సూరు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, తూముల సురేష్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి నాగయ్య, ఆయిల్ ఫెడ్ ఇన్చార్జి అలీం, కె వి కే సీనియర్ సైంటిస్ట్ నరేష్ , ఇఫ్కో మేనేజర్ వెంకటేష్, జెకే పేపర్స్ మేనేజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

03
జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..
శనివారం 25-04-2026
ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఖమ్మం: వైరా | సత్తుపల్లి | పాడేరు | మధిర
భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం | ఇల్లందు | పినపాక | భద్రాచలం | అశ్వరావుపేట
WWW.DASHANEWS.COM



# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం






- ధాన్యం, మక్కలు వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి
- రైతుల ఉసురు కాంగ్రెస్‌కు తగులుతుంది
- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు

**దశ, ఖమ్మం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని రైతళ ఉసురు కాంగ్రెస్‌కు తగులుతుందని రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ లు అన్నారు. ఖమ్మంలోని ధర్నాచౌక్ వద్ద శుక్రవారం జరిగిన మహాధర్నాలో వారు పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు రాజులుగా చెలామణి అయ్యారన్నారు.

రైతును రాజును చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా ఇచ్చి వ్యవసాయాన్ని పండుగ చేశారు. కానీ నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్లు కావస్తున్నా రైతులకు దిక్కులేదు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పేరుకుపోయింది, బస్తాల్లేవు, లారీల్లేవు, చివరకు రైతుల చేతికి డబ్బులు వచ్చే పరిస్థితి లేదు. రైతాంగాన్ని నట్టేట ముంచిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం త్వరలోనే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు." ఈ మీడియా సమావేశంలో జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, జిల్లా మైనార్టీ నాయకులను తాజుద్దీన్, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, ఈదుల రాజేష్, బెల్లంకొండ గోపి, నాయకులు మహమ్మద్ రఫీ, కృష్ణ ప్రసాద్, పోలిపాంగు వెంకట్, మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.




## అధికారులను రైతు వేదిక లో పెట్టి తెలుపులేసిన రైతులు

**దశ, బూర్గంపాడ్:** బూర్గంపహాడ్ రైతు వేదిక ముందు ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ఆందోళన దిగారు. అక్కడే ఉన్న వ్యవసాయ శాఖ, పీఏసీఎస్ అధికారులను రైతులు రైతరేదికలో పెట్టి తాళం వేసిన సంఘటన శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడ్ మండలంలో జరిగింది. ధాన్యం కొనుగోళ్లు చేయకపోతే పురుగుల మందు తాగడమే దిక్కని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం క్వాలిటీ అంటూ గ్లాసుల్లో ధాన్యం సేకరించిన అధికారిపై రైతులు ఒక్కసారిగా తిరగబడ్డారు. వసతులు లేక రైతులు విలవిలలాడుతుంటే అధికారులు ధాన్యం పట్టేందుకు వంకలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం అమ్ముకోలేక వర్షం వస్తుందో అనే భయంతో కాలం వెళ్లదీస్తున్నామని రైతులు కంటతడి పెట్టారు. రైతువేదికల వద్ద, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కనీసం మంచి నీటి సౌకర్యం లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలించిన పినపాక తహసిల్దార్



**దశ, పినపాక :** పినపాక మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పినపాక తహసీల్దార్ జి.శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. సివిల్ సప్లయ్ డీటీ శివకుమార్, పినపాక వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు, పిపిసీ ఇన్‌చార్జ్‌తో కలిసి ఆయన పినపాక మండలంలోని పోతురెడ్డిపల్లి పీపీసీ, డీసీఎంఎస్ సెంటర్, బయ్యారం పీఏసీఎస్ పీపీసీ, గోపాలరావుపేట పీఏసీఎస్ పీపీసీ కేంద్రాలను పరిశీలించారు. పరిశీలన సమయంలో పీపీసీ సెంటర్‌లో మొత్తం నాలుగు లారీ లోడ్ల వరి నిల్వ ఉన్నట్లు గమనించబడింది. మొత్తం స్టాక్‌లో దాదాపు రెండు లారీ లోడ్ల వరి నిర్దేశిత తేమ శాతం ప్రమాణాలకు లోబడి ఉన్నట్లు గుర్తించారు. కాగా సెంటర్‌లో ఉన్న మొత్తం వరి నిల్వ PR126 రకానికి చెందినదిగా మాత్రమే ఉన్నట్లు గమనించారు. ఇంకా, మిగిలిన రెండు లారీ లోడ్ల వరికి సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు FAQ విశ్లేషణ నిర్వహించారు. ఆ వరి ప్రస్తుతం వినోయింగ్ మెషిన్ కోసం వేచి ఉండగా, శుభ్రపరిచే ప్రక్రియలో ఉంది. పరిశీలన సమయంలో, పీసీసీ సెంటర్‌లో టెంట్, కుర్చీలు, తాగునీరు మరియు ఇతర అవసరమైన సౌకర్యాలు సమృద్ధిగా ఏర్పాటు చేయబడినట్లు కూడా గమనించబడింది.

## భద్రాచలం నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ



**దశ, భద్రాచలం:** దుమ్మగూడెం మండలంలోని మారాయిగూడెంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి అతిధులుగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రావూలపల్లి రాంప్రసాద్,భద్రాచలం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వచ్చేనెల మే మొదటి తేదీ నాడు దుమ్ముగూడెం మండల కేంద్రంలో జరిగే పార్టీ భద్రాచలం నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, ఈ ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్ధిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్య అతిధులుగా వస్తారని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనంలో నియోజక వర్గంలోని పార్టీ మండల అధ్యక్ష కార్యదర్సులు, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వార్డు సభ్యులు అధికసంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ దుమ్మగూడెం మండల కన్వీనర్ కణితి రాముడు, సర్పంచులు అపకా అశ్వని, శీలం కమల, ఉపసర్పంచులు అపకా గోపాలరావు, మడివి లక్ష్మి దేవి, నాయకులు మడివి గంగరాజు, శీలం చలపతి, కల్లూరి కామేశ్వరరావు, అపకా వెంకటేష్, రామారావు, రామకృష్ణ, కణితి రాజేష్, కారం వెంకటేష్, సాగి వర్మ రాజు మడకం సలీమ్ తదితరులు పాల్గొన్నారు.




## మణుగూరు బార్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవం

- ముఖ్యఅతిథిగా కంబపు సూరి రెడ్డి

**దశ, మణుగూరు:** మణుగూరు బార్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. నూతనంగా ఎన్నికైన బార్ అసోయేషన్ కమిటీతో ప్రమాణస్వీకారం చేపించే కార్యక్రమానికి మణుగూరు ఫస్ట్‌క్లాస్ మెజిస్టేట్ కంబపు సూరిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మణుగూరు జడ్జి కంబపు సూరిరెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులు అందరూ కలిసి పనిచేయాలన్నారు. స్నేహభావంతో పనిచేస్తే ఎంతటి సమస్యకైనా పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా గురుకృష్ణ, ఉపాధ్యక్షురాలుగా సావిత్రి, సెక్రటరీగా మధుతో పాటు ఇతర కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, స్థానికులు పాల్గొన్నారు.

## విదేశాల్లో ఉద్యోగాల కోసం ధరఖాస్తు చేసుకోండి

- భద్రాచలం ఐటీడీఏ పీఓ రాహుల్

**దశ, భద్రాచలం:** భద్రాచలం ఐటీడీఏ పరిధిలో గల నిరుద్యోగ యువతీ, యువకులు విదేశాల్లో పలు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అర్హత కలిగిన యువత ధరఖాస్తు చేసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీఓ రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ ద్వారా ఈ అవకాశం కల్పిస్తున్నామన్నారు. అర్హులైన అభ్యర్థులు నోటిఫికేషన్‌లో పొందుపరిచిన వివరాలు తెలుసుకొని ఈనెల 27వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పదవ తరగతి, ఐటిఐ, నర్సింగ్ పూర్తి చేసి, ఆధార్‌కార్డ్, పాన్‌కార్డ్, కులదృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ కలిగి ఉన్న వారికి సంవత్సరానికి కనీసం లక్షల్లో జీతం వచ్చే విధంగా ఐటీడీఏ నిరుద్యోగులకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మణుగూరు డిపో ఎదుట కార్మిక కుటుంబ సభ్యులతో నిరసన




**దశ, మణుగూరు :** ఆర్టీసీ కార్మికుల సమ్మె మూడవరోజుకు చేరడంతో పాటు డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందిన క్రమంలో మణుగూరు డిపో ఎదుట కార్మికుల కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న మా కార్మికులను, మా కుటుంబాలను రోడ్డుపాలు చేసేవిధంగా ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. న్యాయమైన డిమాండ్లకు వెంటనే ప్రభుత్వం ఒప్పుకోవాలన్నారు. అనంతరం పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. కార్మిక కుటూంబాలతో చేపట్టిన నిరసన కార్యక్రమానికి సీపీఐ, టీడీపీ, బీసీ సంఘాల నాయకులు మద్దతు తెలిపి ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు.

## వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మణ్‌రావుకు డాక్టరేట్ ప్రదానం



**దశ, మణుగూరు:** మణుగూరులో వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మణ్‌రావు డాక్టరేట్ పొందారు. వ్యవసాయ రంగంలో ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మణుగూరు డివిజన్ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొని లక్ష్మణ్‌రావును అభినందించారు. ఆయన భవిష్యత్తులో కూడా రైతులకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## మాజీ ఎమ్మెల్యే రేగా ను పరామర్శించిన గురిజాల గోపి



**దశ, మణుగూరు:** పినపాక మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి శుక్రవారం పరామర్శించారు. ఇటీవల రేగా కాంతారావు కొంత అస్వస్థతకు గురికావడంతో హైదరాబాద్లో చికిత్స పొంది తన స్వగ్రామమైన కరకగూడెంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి రాజకీయాలకు అతీతంగా కరకగూడెం వెళ్లి రేగా కాంతారావును పలకరించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. కొద్దిసేపు రేగాతో ఆరోగ్య విషయాలను గురిజాల పంచుకున్నారు. రేగాను పరామర్శించిన వారిలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, రెడ్డిబోయిన రేణుక, దేరంగుల సుజాత, బాడిష పార్వతి, సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

- BRS పార్టీ పినపాక మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి



**దశ, పినపాక:** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని BRS పార్టీ పినపాక మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన రైతులు పండించిన ధాన్యాన్ని కుప్పలుగా పోసి ఉన్న ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులపట్లు నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. గత 20రోజుల నుండి రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టి, తూర్పారపట్టి బస్తాల్లో నింపేందుకు సిద్దంగా ఉంచారని కాని ప్రభుత్వం ఇంతవరకు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. రైతుల ధాన్యం మరి ఎండిపోయి బరువు తగ్గి రేటు విషయంలో నష్టపోయే అవకాశం ఉందన్నారు. గత నాలుగు రోజులుగా వాతావరణంలో మార్పులు రావడంతో వర్షం వస్తే ఇబ్బందులు పడకుండా పట్టాలు కప్పుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.